క్లుప్తంగా

నేత్రదానం



లక్ష్మి (ఫైల్)

కాశిబుగ్గ: నగరంలోని రాంకీకి చెందిన వృద్ధురాలు యెలిశాల లక్ష్మి (87) గురువారం మృతి చెందారు. ఈక్రమంలో మృతురాలి నేత్రాలను దానం చేసేందుకు ఆమె కుమారుడు యెలిశాల ఆనంద్ బాబు, కుటుంబ సభ్యులు అంగీకరించడంతో ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ మరణాంతరం నేత్రాలను దానం చేసి అంధులకు చూపును ప్రసాదించాలని కోరారు.

రోడ్డు పనులు ప్రారంభం



సాక్షి స్పందన

హసన్‌పర్తి: 55వ డివిజన్ భీమారంలో రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. 'కంకరతో కష్టాలు' అనే కథనం సాక్షి దినపత్రికలో ఇటీవల ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎనిమిది నెలల క్రితం రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి, నాలుగు నెలల తర్వాత నిలిపివేశారు. కంకర, డస్ట్‌తో ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న కథనాన్ని 'సాక్షి' వెలుగులోకి తీసుకొచ్చింది.

వాహన తనిఖీలు



కాజీపేట: కాజీపేట పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు గురువారం వాహన తనిఖీలు చేశారు. ట్రాఫిక్ సీఐ సుజాత పర్యవేక్షణలో ప్రత్యేక వాహనాలను సిబ్బంది తనిఖీలు చేసి నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానాలు విధించారు. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లను మార్చి రహదారులపై వాహనదారులు, ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిని అదుపులోకి తీసుకుని ఆ సైలెన్సర్లను తీయించి, మరోమారు ఇలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి వదిలేశారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

విద్యారణ్యపురి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరుగా నమోదు చేసుకోవాలని హనుమకొండ నాయబ్ తహసీల్దార్ జయచందర్ సూచించారు. హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రులు ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సురభి వినోద్‌రావు, డాక్టర్ రాంబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పీఆర్సీ బకాయిలు చెల్లించాలి

న్యూశాయంపేట: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీ బకాయిలు, డీఏ, మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటి బిల్లులు చెల్లించాలని తెలంగాణ మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (టీఎస్ మెసా) వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఏ.ఫారూఖ్ అహ్మద్ కోరారు. ఈమేరకు హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని గురువారం కలిసి వినతిపత్రం అందించినట్లు తెలిపారు.

వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన

దేశాయిపేట: వరంగల్ కాశిబుగ్గలోని శ్రీచైతన్య పాఠశాలలో ప్రతినెలా స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజశ్రీ తెలిపారు. అందులో భాగంగా వ్యవసాయ రంగంపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. జిల్లాకు చెందిన యువ రైతులు దాసరి రాజు, తిప్పరావు రాజు గురువారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని పంటల దిగుబడి, సేంద్రియ ఎరువుల తయారీ, కంపోస్ట్ ఎరువుల తయారీ, వ్యవసాయ పశువుల పోషణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ రంజిత్, సిబ్యాచ్ ఇన్‌చార్జి జనార్దన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోదండరాంను కలిసిన జేఏసీ నాయకులు



న్యూశాయంపేట: ఇటీవల గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాంను తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు హైదరాబాద్‌లో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర కన్వీనర్ సయ్యద్ సలీంపాషా, వరంగల్ జిల్లా నాయకులు ఎం ఏ.ఖాలిఖ్ తన్వీర్, ఎండీ.నజీరుద్దీన్, మహ్మద్ గౌస్‌పాషా, జుబేర్‌అహ్మద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దాతల చేయూత



మడికొండ: బ్యాగులు పంపిణీ చేస్తున్న శోభారాణి



కాజీపేట: బ్యాగులు అందజేస్తున్న దాతలు



కాజీపేట అర్బన్: మాట్లాడుతున్న నీలిమ

మడికొండ: ప్రభుత పాఠశాల విద్యార్థులకు దాతలు చేయూతనందించి తమ ఔదార్యం చాటుకున్నారు. మడికొండలోని మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థి చందా శోభారాణి – రమేష్ దంపతులు సుమారు రూ.50వేల విలువగల స్కూల్ బ్యాగులను బహూకరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మల్లారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో శోభారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉపాధ్యాయురాలిగా స్థిరపడ్డానని వివరించారు. పేద విద్యార్థులకు బ్యాగులు బహూకరించడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసం, పట్టుదలతో చదివి ఉన్నత స్థానానికి చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అల్లంనేని రజిత, ఎన్‌జీఓఎస్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు బోగి మహేందర్, దువ్వ కిషన్, ఆకుల నర్సింగరావు, రామయ్య, వాసుదేవ్, రాజారాం, తొటిరెడ్డి కరుణాకర్ రెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ పూల్యనాయక్, ఉపాధ్యాయులు కోమల్‌రెడ్డి, మన్నె చంద్రయ్య, రమేష్, రాజేశ్వరి, వేణుగోపాల్, అరుణ, హైమావతి, సరిత, సిబ్బంది చందు, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ

కాజీపేట: కాజీపేటని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పలువురు విద్యార్థులకు లయన్స్ క్లబ్ సభ్యులు గురువారం బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా క్లబ్ చార్టెడ్ అధ్యక్షుడు డాక్టర్ ఎంవీ.మల్లికార్జున్ రావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలకు, విద్యార్థులకు దాతలు చేయూనందించి తమ గొప్ప మనస్సును చాటుకోవాలని సూచించారు.

పాఠశాలకు పూర్వ ఉపాధ్యాయురాలి విరాళం

కాజీపేట అర్బన్: 31వ డివిజన్ పరిధిలోని న్యూశాయంపేట పోచంపల్లి పాఠశాలకు పాఠశాల పూర్వ ఉపాధ్యాయురాలు నీలిమ – దేవేందర్‌రెడ్డి గురువారం రూ.10 వేలను విరాళంగా అందజేశారు. పాఠశాలలో బ్యాండ్ కోసం విరాళం అందించినట్లు నీలిమ తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు ఉపాధ్యాయులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలిమ కుమారుడు విశ్వమిత్ర, ఉపాధ్యాయులు వేదాంతచారి, సలీం, శశిధర్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

16న కార్మిక, కర్షక దేశవ్యాప్త సమ్మె



వరంగల్: సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

వరంగల్: కార్మిక, కర్షక సంఘాలు ఇచ్చిన ఫిబ్రవరి 16న దేశవ్యాప్త పారిశ్రామిక గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని వరంగల్ ఆల్ మిల్స్ వర్కర్స్ యూనియన్ –892 (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈమేరకు వరంగల్ వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి సంగయ్య, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, వేద ప్రకాశ్, వరంగల్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తోట సంపత్‌రావుకు వేర్వేరుగా సమ్మె నోటీసులను గురువారం అందజేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు మైదం రత్నం, నాయని రమేష్, నాగేశ్వరరావు, అశోక్, గుండాల కుమార్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

వరంగల్ అర్బన్: కార్మికుల హక్కుల సాధన కోసం ఈనెల 16వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పుల్ల రమేష్, దయాకర్, ముక్కెర రామస్వామి పిలుపునిచ్చారు. ఈమేరకు మహానగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ అనిషుర్ రషీద్‌కు గురువారం సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగుల సంఘం నాయకులు పాశం రవియాదవ్, సుధాకర్, కుమ్మరి గౌతం, సత్యనారాయణ పాల్గొన్నారు.

కేయూ రిజిస్ట్రార్, డైరెక్టర్‌కు అభినందన



మల్లారెడ్డిని సన్మానిస్తున్న తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం ప్రతినిధులు



రాంచంద్రంను సన్మానిస్తున్న దూరవిద్య ఉద్యోగుల సంఘం బాధ్యులు, ఉద్యోగులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ పి.మల్లారెడ్డిని ఉద్యోగులు, అధ్యాపకులు, వివిధ పరిపాలన అధికారులు, వివిధ సంఘాల బాధ్యులు సన్మానించారు. ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, బాధ్యులు, కేయూ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, బాధ్యులు, తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చిర్ర రాజు, బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

దూరవిద్య డైరెక్టర్‌కు సన్మానం

కేయూలోని దూరవిద్య కేంద్రం డైరెక్టర్‌గా ప్రొఫెసర్ రాంచంద్రం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను ఉద్యోగ సంఘాల బాధ్యులు, ఉద్యోగులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ నర్సింహారావు, ఆయా ఉద్యోగ సంఘాల బాధ్యులు డాక్టర్ కొట్టె భాస్కర్, డాక్టర్ ఎఫ్రిమ్‌రాజు, డాక్టర్ శాగంటి శ్రీనివాస్, ప్రతాప్, డాక్టర్ సుదయ్య, తాటికాయల కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, రాంచంద్రంకు కేయూ ఆల్‌మాల స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రీడలతో తెలంగాణ ఖ్యాతిని చాటాలి



విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న వాణీదేవి

మామునూరు: క్రీడాకారులు తమలోని ప్రతిభాపాటవాలను ప్రదర్శించి రాష్ట, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించి తెలంగాణ కీర్తిని చాటాలని వాగ్దేవి ఫార్మసీ కళాశాల డైరెక్టర్లు డాక్టర్ సీహెచ్.వాణిదేవి, సీహెచ్.సత్యపాల్‌రెడ్డి సూచించారు. ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల క్రీడామైదానంలో ఇండియన్ ఫార్మసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్టల్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ, శ్రీ వైష్ణవి హీరో ఆటో మొబైల్స్ సౌజన్యంతో రాష్ట్రంలోని 23 ఫార్మసీ కళాశాల క్రికెట్, కబడ్డీ జట్లు హాజరయ్యాయి. ముఖ్యఅతిథులుగా వారు హాజరై ఉమ్మడి పది జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడుగంటి పోతున్న గ్రామీణ క్రీడలను వెలికితీసి ప్రోత్సహించాలనే తలంపుతోనే రాష్ట స్థాయి లీగ్‌మ్యాచ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, మహేష్, కమల్, యాదవ్, రాధాకిషన్, డాక్టర్ ప్రకాశ్, డాక్టర్ తిరుపతిరావు, డాక్టర్. పి.శ్రీకాంత్, విజయ్‌కుమార్, నాగరాజు, సందీప్‌గౌడ్, ఆర్.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రోఫీ.. సెయింట్ పీటర్స్ కళాశాల కైవసం

హన్మకొండ: ఫార్మసీ ప్రీమియర్ లీగ్‌లో హనుమకొండ విద్యానగర్‌లోని సెయింట్ పీటర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్.. ట్రోఫీని గెలుచుకుంది. వారం రోజులుగా వరంగల్ బొల్లికుంటలోని వాగ్దేవి కళాశాలలో ఫార్మసీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. 23 కళాశాలల క్రికెట్ జట్లు పాల్గొనగా, గురువారం జరిగిన ఫైనల్స్‌లో వాగ్దేవి ఫార్మసీ కళాశాల జట్టుపై సెయింట్ పీటర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ జట్టు విజయం సాధించింది.

వాసవి కేసీజీఎఫ్ అధ్యక్షుడిగా నరేష్‌కుమార్



ఎంజీఎం: వాసవి కేసీజీఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ నరేష్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం ఐఎంఏ హాల్‌లో బుధవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శిగా డాక్టర్ వెనిశెట్టి ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా సజన శివ, ఉపాధ్యక్షులుగా ముక్క దిలీప్, బజ్జూరి స్నిగ్ధ, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ రజిని, డాక్టర్ అవినాష్, డాక్టర్ రవీందర్‌ను ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథులుగా డాక్టర్ సోమ శ్రీధర్, నూతన్‌కుమార్, నాగభూషణం, సత్యనారాయణ, వల్లాల పృథ్వీరాజు హాజరుకాగా, కేసీజీఎఫ్ వైద్యులు సృజన, కీర్తి, సౌమ్య, వికాస్, కృష్ణ, విద్యాసాగర్, సతీస్, హృదయ్‌రంజన్, వంశీకృష్ణ, నటరాజు పాల్గొన్నారు.

ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ అశోక్ కుమార్‌కు శుభాకాంక్షలు



అశోక్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అసోసియేషన్ నాయకులు

హన్మకొండ: టీఎస్ ఎన్పీడీసీఎల్ తాత్కాలిక డైరెక్టర్‌గా నియమితులై బాధ్యతలు స్వీకరించిన బాణాల అశోక్‌కుమార్‌ను హనుమకొండ నక్కలగుట్టలోని టీఎస్ ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డిస్కం కార్యదర్శి బక్క దానయ్య, ఉపాధ్యక్షుడు రౌతు రమేష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు బాబు, తౌర్య, ప్రతినిధులు రాజారపు చలపతి, కృష్ణ, రవి, శ్యాంకుమార్, వెంకటయ్య సుధాకర్, యాకయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

నర్సింగ్ నియామకాలతో మెరుగైన వైద్యం



మాట్లాడుతున్న ఆకుల రాజేందర్

హన్మకొండ అర్బన్: రాష్ట్రంలో ఆరోగ్యశాఖ ద్వారా చేపట్టిన 6,956 నర్సింగ్ ఆఫీసర్ల నియామకాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. నగరంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని గురువారం నిర్వహించిన టీఎన్జీవోస్ ఐనవోలు యూనిట్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే నర్సింగ్ ఆఫీసర్లకు నియామక పత్రాలను సీఎం రేవంత్‌రెడ్డి అందించి వారి కుటుంబాల్లో సంతోషం వెల్లివిరిసేలా చేశారని కొనియాడారు. అనంతరం ఐనవోలు మండలంలో పనిచేస్తున్న పంచాయతీ సెక్రటరీలకు టీఎన్జీవోస్ యూనియన్ సభ్యత్వాన్ని అందజేశారు. సమావేశంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, ఐనవోలు ఎంపీడీఓ రఘుపతిరెడ్డి, కేంద్ర సంఘం నాయకులు శ్యాంసుందర్, భూక్యా రాము నాయక్, లక్ష్మీప్రసాద్, పంచాయతీ సెక్రటరీ ఫోరం అధ్యక్షుడు అశోక్, ఐనవోలు యూనిట్ కార్యదర్శి నవీన్, పంచాయతీ సెక్రటరీ వెంకన్న, రఫీ, రఘురాం, రాజ్‌కుమార్, కిశోర్, దీపిక, జిల్లా నాయకులు సురేష్, సలీం, రాజమౌళి, రాజేష్‌ఖన్నా, రాజీవ్, భరత్, అనూప్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మాజీ మంత్రిని కలిసిన డాక్టర్ రామకృష్ణ



హన్మకొండ చౌరస్తా: న్యూఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి చిదంబరాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి తనకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఎంపీగా పోటీచేసే అవకాశం కల్పిస్తే ప్రజల మద్దతుతో భారీ మెజారిటీతో గెలుపొందుతానని ధీమా వ్యక్తం చేశారు.

ఒకే ఇంటి నుంచి ఇద్దరు నర్సింగ్ ఆఫీసర్లు





ఖాజాపాషా అజీమ్‌పాషా

నయీంనగర్ : ఒకే ఇంటి నుంచి ఇద్దరు నర్సింగ్ ఆఫీసర్లుగా ఎంపికయ్యారు. హనుమకొండ 6వ డివిజన్ బొక్కలగడ్డకు చెందిన ఎండి.ఖాజా పాషా, ఎండి.అజీం పాషా.. గత సంవత్సరం నిర్వహించిన నర్సింగ్ ఆఫీసర్ పరీక్షలో మెరిట్ సాధించి బుధవారం హైదరాబాద్‌లో నియామకపత్రాలు స్వీకరించారు. కాగా, ఖాజా పాషా, అజీం పాషా.. ఎంఎన్‌ఓ, ఎంజీఎం ఆస్పత్రి యూనియన్ లీడర్ దివంగత ఎండి.గౌస్ మొహినోద్దీన్ కుమారులు. గౌస్ మొహినోద్దీన్‌కు ఒక కూతురు, నలుగురు కుమారులు ఉన్నారు. కూతురు 2006లో ఎంజీఎంలో స్టాఫ్ నర్స్‌గా నియమితులై ప్రస్తుతం నర్సింగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తోంది. పెద్ద కుమారుడు ఎండి.యాకూబ్ పాషా మంచిర్యాల మెడికల్ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తుండగా, 4వ కుమారుడు ఎండి.అఖిల్ పాషా మైనింగ్ ఇంజనీరింగ్ చేసి ఒడిశాలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా నర్సింగ్ ఆఫీసర్‌గా ఎంపికైన ఎండి.ఖాజా పాషా మాట్లాడుతూ తమ ముగ్గురు తాతలు హెల్త్ డిపార్ట్‌మెంట్(ఎంజీఎం) లోనే పనిచేశారన్నారు. వారి పిల్లలు కూడా హెల్త్ డిపార్ట్‌మెంట్ లోనే చేస్తున్నారన్నారు. తాను సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో ఈఎస్‌ఎం పూర్తి చేసి 7 సంవత్సరాలుగా బోయిగూడ యూపీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒకేసారి ఇద్దరికీ ప్రభుత్వ ఉద్యోగం రావడం, ఒకే కుటుంబం నుంచి నలుగురు వైద్య విభాగంలో సేవలు అందించడంపై కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, వారి మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు.

సంక్షిప్తంగా

బాలిక అదృశ్యం

ఖిలా వరంగల్: వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బాలిక అదృశ్యమైన ఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి. వరంగల్ రంగశాయిపేట ప్రాంతానికి చెందిన పదో తరగతి చదువుతున్న 15 ఏళ్ల బాలిక స్కూల్‌కు వెళ్లేందుకు బుధవారం ఉదయం శంభునిపేట జంక్షన్‌కు వెళ్లింది. ఆ తర్వాత ఆ బాలిక స్కూల్‌కు వెళ్లకుండా ఎటువెళ్లిందో తెలియదు. ఆమె స్కూల్ రాలేదని చెప్పడంతో స్కూల్ యాజమాన్యం చెప్పగా ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. దాంతో బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ సురేష్ గౌడ్ తెలిపారు.

10 కిలోల కణితి తొలగింపు

హన్మకొండ అర్బన్: బాలసముద్రంలోని మహి హాస్పిటల్‌లో స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ పి.రజిని ఆధ్వర్యంలో వైద్యులు గురువారం అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతం చేశారు. పల్లార్‌గూడకు చెందిన కె.వనజ.. గత కొద్ది కాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ హనుమకొండలోని మహి హాస్పిటల్‌ను సంప్రదించారు. వైద్యులు స్కాన్ చేయగా ఆమె కణితితో బాధపడుతున్నట్లు గుర్తించారు. వెంటనే డాక్టర్ పి.రజిని ఆధ్వర్యంలో వైద్యులు గంటకు పైగా శ్రమించి కడుపులో నుంచి పది కిలోల కణితిని తొలగించారు.

జన్ను పరంజ్యోతి సభ్యత్వం పునరుద్ధరణ

వరంగల్: వరంగల్‌కు చెందిన జన్ను పరంజ్యోతి పార్టీ సభ్యత్వాన్ని పునరుద్ధరిస్తున్నట్లు కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ తెలిపారు. 2023, నవంబర్ 8వ తేదీన కాంగ్రెస్ పార్టీ నుంచి అతన్ని సస్పెండ్ చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి

కాశిబుగ్గ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 3న ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో జరగనున్న ధర్నాకు జిల్లాకు చెందిన పీడీఎస్‌యూ నాయకులు వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి గురువారం బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహారావు, సంధ్య, ఎర్ర అఖిల్, భాస్కర్, నరేందర్, ప్రవీణ్, అనిల్, మారుతి, సీతారాం, రాకేష్ ఉన్నారు.

టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

హసన్‌పర్తి: ఈనెల 11, 12వ తేదీల్లో ఖమ్మం జిల్లాలో నిర్వహించనున్న టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభల వాల్‌పోస్టర్లను హసన్‌పర్తి మండల విద్యాధికారి కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నబోయిన తిరుపతి మాట్లాడుతూ 'అంతరాలు లేని విద్య.. ప్రజల హక్కు.. ప్రభుత్వ బాధ్యత' అనే అంశంపై మహాసభ కొనసాగుతుందని చెప్పారు. ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కాసీం, బుర్ర రమేష్, నరసింహారెడ్డి, చందన చక్రవర్తి, వేణుగోపాల్ హాజరై ప్రసగించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ముకుందరెడ్డి, చంద్రగిరి, లక్ష్మయ్య, వెంగళ చంద్రమౌళి, సురేందర్ పాల్గొన్నారు.

భార్యపై భర్త దాడి

ఖిలా వరంగల్: చిరువ్యాపారం చేసుకుంటూ ఇద్దరి పిల్లలను సాకుతూ పుట్టింటి వద్ద జీవనం సాగిస్తున్న ఓ మహిళపై ఆమె భర్త దాడి చేశాడు. ఈ ఘటన గురువారం మధ్యాహ్నం వరంగల్ ఫోర్ట్‌రోడ్డుపై వాల్‌మార్ట్ సమీపంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం ఖిలా వరంగల్ తూర్పు కోటకు చెందిన రాజేష్, అతని భార్య కుటుంబ కలహాలతో కొంత కాలంగా దూరంగా ఉంటున్నారు. ఆ మహిళా శివనగర్‌లోని తన పుట్టింటి వద్ద నివాసం ఉంటూ వరంగల్ ఫోర్ట్‌రోడ్డుపై అరటి పండ్ల బండి ఏర్పాటు చేసుకుని తన ఇద్దరి పిల్లలను సాకుతోంది. గురువారం మధ్యాహ్నం ఆమె భర్త రాజేష్ అరటి పండ్లను రోడ్డుపై పడేసి, బండిని ధ్వంసం చేశాడు. అంతటితో ఆగకుండా తనవెంట ఇంటికి రావాలంటూ సదరు మహిళను కొడుతుండగా స్థానికులు అడ్డుకుని అతడిని పోలీసులకు అప్పగించారు. రోడ్డుపై ఆమెను కొడుతుండగా కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

కాళోజీ వర్సిటీ ఉద్యోగుల కమిటీ ఎన్నిక

ఎంజీఎం: కాళోజీ వర్సిటీ ఉద్యోగుల నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దిలీప్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా నేహాల్, సుమంత్, సంయుక్త కార్యదర్శిగా విజేత, కోశాధికారిగా కుమారస్వామిని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

గ్రామ దేవత ప్రతిష్ఠాపనకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న పండితులు, కమిటీ సభ్యులు

ఖిలా వరంగల్: వరంగల్ రంగశాయిపేటలో ఈనెల 11నుంచి 14వ తేదీ వరకు జరగనున్న గ్రామ దేవతల (బొడ్రాయి) ప్రతిష్ఠాపన ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. స్థానిక యూత్ ఫోర్స్ (ఆర్‌వైఎఫ్), వేద పండితులు, ఉత్సవ కమిటీ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో గ్రామ దేవతల ప్రతిష్ఠాపనకు భూమిపూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కార్పొరేటర్లు గుండు చందన, మరుపల్లి రవి, ఉత్సవ కమిటీ కన్వీనర్ కొల్లూరి యోగానంద్, పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్దన్, గుండు పూర్ణచందర్ హాజరై భూమి పూజ చేశారు. కార్యక్రమంలో వేద పండితులు వెలిదే నరసింహామూర్తి, ప్రభాకర్‌శర్మ, భార్గవశర్మ, ప్రదీప్‌శాస్త్రి, తిరుమల శ్రీధరాచార్యులు, ఆర్‌వైఎఫ్ ప్రతినిధులు నవీన్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ దాడులు



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం సిద్దాపురంలో ఓ బెల్ట్‌షాపుపై టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా ఉంచిన రూ.27,570 వేల విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సిద్ధాపురంలోని దూలం సాంబయ్య ఇంటిలో మద్యం నిల్వలు ఉన్నాయనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడులు నిర్వహించారు. దాడుల్లో ఏసీపీ మధుసూదన్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్సై నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, హసన్‌పర్తి మండలం ఎల్లాపురంలోని ఓ కిరాణం షాపులో అక్రమంగా నిల్వ ఉంచిన రూ.4,530 విలువగల మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు దోమ అశోక్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీస్ ఇన్‌స్పెక్టర్ గోపి తెలిపారు.

తనిష్క్ జ్యువెల్లరీ స్టోర్ ప్రారంభం



తనిష్క్ స్టోర్‌ను ప్రారంభిస్తున్న అజయ్ ద్వివేదీ

హన్మకొండ: హనుమకొండ అంబేడ్కర్ కూడలిలో నూతనంగా స్థాపించిన తనిష్క్ జ్యువెల్లరీ స్టోర్‌ను తనిష్క్ బిజినెస్ హెడ్ (సౌత్) అజయ్ ద్వివేదీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలమైన భవనంలో టాటా గ్రూపునకు చెందిన తనిష్క్ స్టోర్‌ను స్థాపించినట్లు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ప్రకటించినట్లు తెలిపారు. ప్రతి బంగారు ఆభరణాల కొనుగోలుపై ఉచిత బంగారు నాణాన్ని అందించనున్నట్లు వివరించారు. ఈ ఆఫర్ ఈనెల 3వ తేదీ వరకు మాత్రమే ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫ్రాంచైజీ మేనేజింగ్ పార్ట్‌నర్ పులుమాటి యశోద నారాయణరావు, గండె ఉమాశంకర్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ పివి.నారాయణ రావు, ఆర్‌బీఎస్.శ్రీకృష్ణ, శ్రీకాంత్, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పోరాట ఐక్య వేదిక ఏర్పాటు

హన్మకొండ చౌరస్తా: జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాట ఐక్య వేదికను ఏర్పాటు చేసినట్లు సీనియర్ జర్నలిస్టు నాంపల్లి నంబూద్రిపాద్ తెలిపారు. హనుమకొండ యాదవనగర్‌లోని ఓ బ్యాంకెట్ హాల్‌లో పలు పత్రికలు, మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు గురువారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జర్నలిస్టు పోరాట ఐక్య వేదిక అడ్‌హాక్ కమిటీని ప్రకటించారు. కమిటీ కన్వీనర్‌గా నంబూద్రిపాద్, సభ్యులుగా చెన్న రామకృష్ణ, నూటెంకి ప్రభాకర్, మగ్దూం, తిరుపతిరెడ్డి, అనంతుల రమేష్, శంషోద్దీన్, శివశంకర్, లక్ష్మీనారాయణ, బూజుగుండ్ల శ్రీనివాస్, ముఖ్య సలహాదారుడిగా టీవీ రాజు ఎన్నికైనట్లు నంబూద్రిపాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ పాలకవర్గం బాధ్యతలు స్వీకరించి ఏడాది గడుస్తున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. హామీల అమలుకు కాలయాపన చేయడం సరికాదని విమర్శించారు. గత పాలకవర్గం ప్రెస్‌క్లబ్ ధనాన్ని దుర్వినియోగం చేసిందన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 9553955722
9010299096
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎల్. రాజేష్ వర్మ (SR) : 9885438059 (హన్మకొండ)
కె. సుధాకర్ (ACO) : 9177258410 (హన్మకొండ)
పి.చంద్రశేఖర్ (ACO) : 8074606274 (వరంగల్)
జి. రవియాదవ్ (ACO) : 9032782191 (కాజీపేట)